మీ జీకే.. ఏకేనా?

# కరెంట్ మీటర్

**1** సోషల్ మీడియా వీడియోలతో వారానికి 120 కోట్ల రూపాయలు సంపాదిస్తూ చైనాకు చెందిన ఓ మహిళ వార్తల్లో నిలిచింది. ఆమె ఎవరు?

**2** ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల మీద అవినీతి ఆరోపణలను విచారించే అత్యున్నత వ్యవస్థ లోక్‌పాల్. తదుపరి లోక్‌పాల్‌గా రాష్ట్రపతి ఎవరి పేరును ప్రకటించారు?

**3** భారత స్టాక్ మార్కెట్‌లో 20 లక్షల కోట్ల రూపాయల మార్కును దాటిన తొలి కంపెనీగా గుర్తింపు సాధించిన పారిశ్రామిక దిగ్గజం ఏది?

**4** ఫిబ్రవరి 6న దక్షిణ అమెరికా ఖండానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు సెబాస్టియన్ పినేరా (74) హెలికాప్టర్ ప్రమాదంలో మరణించాడు. ఆయన ఏ దేశానికి అధ్యక్షుడిగా పనిచేశారు?

**5** బ్రిటన్ ప్రధానమంత్రి రుషి సునాక్ ఇటీవల తాను ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి మంగళవారం ఉదయం 5 గంటల వరకు ఉపవాసం ఉంటానని పేర్కొన్నారు. నిపుణులు కూడా మంచిదని పేర్కొన్న ఈ 36 గంటల ఉపవాసాన్ని ఏమని పిలుస్తారు?

**6** మారథాన్‌లో రికార్డులు బద్దలు కొట్టిన కెన్యా పరుగుల వీరుడు ఇటీవల కారు ప్రమాదంలో మరణించాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పతకం ఖాయమనే అంచనాలు సొంతం చేసుకున్న ఆ యువ సంచలనం ఎవరు?

**7** అమెరికాలో న్యూయార్క్ నగరం తూర్పు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తిగా భారతీయ మూలాలు ఉన్న వ్యక్తి నియమితులుఅయ్యారు. ఈ ఘనత సాధించిన తొలి దక్షిణాసియా వ్యక్తిగా వార్తల్లో నిలిచిన ఆ న్యాయమూర్తి పేరేంటి?

**8** క్రీ.శ. 1635కు చెందిన దీపస్తంభం ఒకటి నల్లగొండ జిల్లాలో కృష్ణానది ఒడ్డున ఇటీవల కనుక్కొన్నారు. ఏ ఊళ్లో?

**9** జీవించిన ఉన్నవాళ్లలో అతిపెద్ద వయస్సుడైన టెస్ట్ క్రికెటర్ ఒకరు ఇటీవల మరణించారు. భారత జట్టుకు సారథిగానూ వ్యవహరించిన ఆ ప్రముఖ ఆటగాడు ఎవరు?

**10** ప్రముఖ మ్యూజిక్ యాప్ స్పాటిఫైలో అత్యంత వేగంగా 50 కోట్లకుపైగా స్ట్రీమింగ్ సాధించిన తొలిచిత్రంగా వార్తల్లో నిలిచిన బాలీవుడ్ సినిమా ఏది?




















## జవాబులు

1. జెంగ్ జియాంగ్ జియాంగ్
2. జస్టిస్ అజయ్ మాణిక్‌రావ్ ఖాన్విల్కర్
3. రిలయన్స్ ఇండస్ట్రీస్
4. చిలీ
5. మాంక్ ఫాస్టింగ్
6. కెల్విన్ కిప్టమ్ (24 ఏండ్లు)
7. సంకేత్ జయేశ్ బల్సారా
8. ముదిమాణిక్యం
9. దత్తాజీరావ్ గైక్వాడ్ (95 ఏండ్లు)
10. రణ్‌బీర్ కపూర్ నటించిన యానిమల్